సీటు సాధిస్తే.. భవితకు భరోసా!

సీఎంఐ, ఐఎస్ఐల్లో యూజీ, పీజీ, పీహెచ్‌డీ

ప్రతి కోర్సుకూ చెప్పుకోదగ్గ విశిష్ట విద్యాసంస్థలు కొన్ని ఉంటాయి. ఆ సంస్థల్లో బోధన ప్రమాణాలు, ల్యాబ్, లై బ్రరీ, వసతులు, ప్రోత్సాహకాలు, ప్రాంగణ నియామకాలు అన్నీ అత్యున్నతంగా ఉండటమే వాటి విశిష్టతకు కారణం. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ), చెన్నై మ్యాథమెటికల్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంఐ) ఇలాంటివే. వీటిలో మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, ఎకనామిక్స్, డేటా సైన్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్‌ల్లో యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులు అందిస్తున్నారు. రెండు సంస్థల్లోనూ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఈ విద్యాసంస్థల్లో సీట్లకు పరీక్ష ఆధారంగా ఎంపిక చేస్తారు. పేద విద్యార్థులకు ఫీజు మినహాయింపు, ప్రతిభావంతులకు స్టైపెండ్ దక్కుతాయి. భవిష్యత్తులో మేటి అవకాశాలు సొంతం చేసుకోవాలని ఆశించేవారు, పరిశోధనల దిశగా అడుగులేయాలనుకున్నవారు, సంబంధిత కోర్సులపై ప్రత్యేక ఆసక్తి ఉన్నవారు.. ఐఎస్ఐ, సీఎంఐల్లో చేరడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. వీటిలో సీటు పొందితే భవిష్యత్తుకు భరోసా లభించినట్లే. విదేశీ సంస్థల నిపుణులతోనూ తరగతులు నిర్వహిస్తారు. ఇక్కడ చదివినవారు దేశంలో అత్యున్నతమైన, ప్రపంచ స్థాయి సంస్థల్లో బోధన, పరిశోధనలో గొప్ప అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. అధిక స్టైపెండ్, వేతనంతో ప్రాంగణ నియామకాల్లో ఎంపికవుతున్నారు.

చెన్నై మ్యాథమెటికల్ ఇన్‌స్టిట్యూట్

కోర్సులన్నీ రెసిడెన్షియల్ విధానంలో అందిస్తున్నారు. ట్యూషన్ ఫీజు సెమిస్టర్‌కు రూ.1.25 లక్షలు చెల్లించాలి. ఎమ్మెస్సీ డేటా సైన్స్‌కు రూ.2.5 లక్షలు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు పూర్తిగా, మిగిలినవారికి ఆర్థిక నేపథ్యం ప్రకారం పూర్తిగా లేదా పాక్షికంగా ఫీజు మినహాయింపు లభిస్తుంది. అలాగే ప్రతిభావంతులకు యూజీ కోర్సులకు ప్రతి నెలా రూ.5000 ఫెలోషిప్ చెల్లిస్తారు. ఎమ్మెస్సీ కోర్సులైతే రూ.6000 అందిస్తారు. పీహెచ్‌డీలకు మొదటి రెండేళ్లూ నెలకు రూ.37,000 తర్వాత మూడేళ్లు రూ.42,000 చెల్లిస్తారు. పీహెచ్‌డీలో చేరి, ప్రాంగణంలో వసతి సౌకర్యం పొందనివారు స్టైపెండ్‌లో 27 శాతం హెచ్ఆర్ఏ అందుకోవచ్చు. వీరికి ఏటా బుక్ గ్రాంట్ రూ.పది వేలు ఇస్తారు.

ఏయే కోర్సులు?

బీఎస్సీ ఆనర్స్: మ్యాథ్స్ అండ్ కంప్యూటర్ సైన్స్; మ్యాథ్స్ అండ్ ఫిజిక్స్

అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎమ్మెస్సీ: మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్

అర్హత: డిగ్రీలో మ్యాథ్స్ లేదా బీస్టాట్ లేదా బీటెక్ చదువుకున్నవారు ఎమ్మెస్సీ మ్యాథ్స్‌కు అర్హులు. కంప్యూటర్ సైన్స్ నేపథ్యంతో బీఎస్సీ, బీటెక్ కోర్సులు చదివినవారు ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. మ్యాథ్స్, స్టాటిస్టిక్స్ లేదా కంప్యూటర్ సైన్స్‌తో యూజీ కోర్సులు చదివినవారు ఎమ్మెస్సీ డేటా సైన్స్‌కు అర్హులు. సంబంధిత సబ్జెక్టుల్లో చివరి ఏడాది కోర్సులు చదువుతోన్న విద్యార్థులూ అర్హులే.

పీహెచ్‌డీ: మ్యాథ్స్, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్

అర్హత: సంబంధిత విభాగాల్లో పీజీ ఉత్తీర్ణులు, చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

పరీక్ష ఇలా

బీఎస్సీలోని రెండు కోర్సులకూ ఉమ్మడి పరీక్ష వంద పాయింట్లకు నిర్వహిస్తారు. ఇందులో 2 విభాగాలుంటాయి. ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ తరహా ప్రశ్నలు వస్తాయి. పార్ట్ ఏ 40, పార్ట్ బీ 60 పాయింట్లు. పరీక్ష వ్యవధి 3 గంటలు. పార్ట్ ఏ స్క్రీనింగ్. ఇందులో కనీస పాయింట్లు సాధిస్తేనే పార్ట్ బీ మూల్యాంకనం చేస్తారు. తుది ఎంపిక రెండు విభాగాల్లో సాధించిన పాయింట్లతో ఉంటుంది. పార్ట్ ఏలో 10 ప్రశ్నలు వస్తాయి. ఒక్కో దానికి 4 పాయింట్లు. పార్ట్ బీలో 6 ప్రశ్నలు ఉంటాయి. వీటికి 60 పాయింట్లు. ప్రశ్నలన్నీ ఇంటర్ మ్యాథ్స్‌లో ఆల్జీబ్రా, జామెట్రీ, ట్రిగనోమెట్రీ, కాలిక్యులస్ విభాగాల నుంచి అడుగుతారు.

ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ పరీక్షల్లోనూ రెండు విభాగాల్లో ప్రశ్నలు వస్తాయి. పార్ట్ ఏలో కనీస మార్కులు సాధిస్తేనే పార్ట్ బీ మూల్యాంకనం చేస్తారు. రెండు విభాగాల్లో సాధించిన మార్కులతో ప్రవేశం కల్పిస్తారు. ప్రశ్నలన్నీ సంబంధిత సబ్జెక్టుల్లో యూజీ పాఠ్యాంశాల నుంచి వస్తాయి. ఎమ్మెస్సీ డేటా సైన్స్ ప్రశ్నలు మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ నుంచి అడుగుతారు. పాతప్రశ్నపత్రాలు, సొల్యూషన్లు సీఎంఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. వాటిని పరిశీలిస్తే ప్రశ్నల స్థాయి, చదవాల్సిన అంశాలపై అవగాహన పొందవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 15
దరఖాస్తు ఫీజు: రూ.వెయ్యి. రెండు కోర్సులకు రూ.1200.
పరీక్ష తేదీ: మే 19
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం.
వెబ్‌సైట్: www.cmi.ac.in/admissions/

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్

ఈ సంస్థకు కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, తేజ్‌పూర్, గిరిడీల్లో క్యాంపస్‌లు ఉన్నాయి. ఐఎస్ఐ ప్రాంగణాల్లో బీస్టాట్, ఎంస్టాట్, బీ మ్యాథ్స్, ఎం మ్యాథ్స్, ఎంటెక్, పీజీ డిప్లొమా, పీహెచ్‌డీ కోర్సులు చదువుకోవచ్చు. ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తిచేసినవాళ్లు, చివరి సంవత్సరం కోర్సులు చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్షలో ప్రతిభ, ఇంటర్వ్యూతో అవకాశం దక్కుతుంది. పరీక్షపై అవగాహన పొందడానికి సిలబస్, మాదిరి ప్రశ్నలు ఐఎస్ఐ వెబ్‌సైట్‌లో ఉంచారు.

ఈ సంస్థల్లో డిగ్రీ కోర్సుల్లో చేరినవారికి నెలకు రూ.5 వేలు, పీజీలకు రూ.8 వేలు, ఎంటెక్ కోర్సులకు రూ.12,400 స్టైపెండ్ చెల్లిస్తారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్పు (జేఆర్ఎఫ్)కు ఎంపికైతే నెలకు రూ.31,000+హెచ్ఆర్ఏ, సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్పులకు రూ.35,000+హెచ్ఆర్ఏ అందిస్తారు.

కోర్సులు, అర్హతలు

బీస్టాట్: మ్యాథ్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తిచేసినవాళ్లు ఈ కోర్సుకు అర్హులు. కోల్‌కతా క్యాంపస్‌లో ఆనర్స్ విధానంలో కోర్సు నిర్వహిస్తున్నారు. కోర్సు వ్యవధి మూడేళ్లు. 63 సీట్లు ఉన్నాయి.

బీమ్యాథ్స్: మ్యాథ్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తిచేసినవాళ్లు ఈ కోర్సుకు అర్హులు. బెంగళూరు క్యాంపస్‌లో ఆనర్స్ విధానంలో కోర్సు నిర్వహిస్తున్నారు. కోర్సు వ్యవధి మూడేళ్లు. 63 సీట్లు ఉన్నాయి. పై రెండు కోర్సుల్లోనూ విద్యార్థినుల కోసం అదనంగా 16 చొప్పున సూపర్ న్యూమరరీ సీట్లు కేటాయించారు.

కొత్తగా బీఎస్ డీఎస్: యూజీ స్థాయిలో బ్యాచిలర్ ఆఫ్ స్టాటిస్టికల్ డేటా సైన్స్ (బీఎస్ డీఎస్) కోర్సును ఐఎస్ఐ కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు క్యాంపస్‌ల్లో అందిస్తున్నారు. ఒక్కో శాఖలో 25 చొప్పున సీట్లు ఉన్నాయి. ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, ఇంగ్లిష్ చదువుకున్నవారు అర్హులు.

పీజీ కోర్సులు

మాస్టర్ ఆఫ్ స్టాటిస్టిక్స్: స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా ఏదైనా మూడేళ్ల డిగ్రీ లేదా బీఈ/బీటెక్ చదివుండాలి. ఈ కోర్సు మొదటి సంవత్సరం కోల్‌కతా, చెన్నై, దిల్లీల్లో, ద్వితీయ సంవత్సరం కోల్‌కతా క్యాంపస్‌లో అందిస్తారు. 38 సీట్లు ఉన్నాయి.

మాస్టర్ ఆఫ్ మ్యాథమాటిక్స్: మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా ఏదైనా మూడేళ్ల డిగ్రీ లేదా బీఈ/బీటెక్ కోర్సు పూర్తిచేసినవారు అర్హులు. ఈ కోర్సు కోల్‌కతా క్యాంపస్‌లో అందిస్తున్నారు. 36 సీట్లు.

ఎంఎస్ క్వాంటిటేటివ్ ఎకనామిక్స్: ఏదైనా డిగ్రీ కోర్సుతోపాటు ఇంటర్‌లో మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా చదివుండాలి. కోల్‌కతా, దిల్లీ క్యాంపస్‌ల్లో అందిస్తున్నారు. దిల్లీలో 35, కోల్‌కతాలో 21 సీట్లు ఉన్నాయి.

ఎంఎస్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సైన్సెస్: మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా డిగ్రీలో చదివుండాలి లేదా ఏదైనా విభాగంలో బీఈ/ బీటెక్ పూర్తి చేయాలి. 20 సీట్లు ఉన్నాయి. బెంగళూరు, హైదరాబాద్ క్యాంపస్‌ల్లో నిర్వహిస్తున్నారు. తొలి రెండు సెమిస్టర్లు బెంగళూరు, మూడో సెమిస్టరు హైదరాబాద్ క్యాంపస్‌లో చదువుతారు.

ఎంఎస్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సుకి దరఖాస్తు చేసుకోవచ్చు. బెంగళూరు క్యాంపస్‌లో అందిస్తున్నారు. 12 సీట్లు ఉన్నాయి.

ఎంటెక్

కంప్యూటర్ సైన్స్ (సీఎస్): బీఈ/ బీటెక్ లేదా ఇంటర్‌లో మ్యాథ్స్‌తో ఏదైనా పీజీ చదివినవారు అర్హులు. కోల్‌కతా క్యాంపస్‌లో కోర్సు అందిస్తున్నారు. ఐఎస్ఐ పరీక్షతో 30, గేట్ స్కోర్‌తో 15 మందికి అవకాశం కల్పిస్తారు.

క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ (సీఆర్ఎస్): బీఈ/బీటెక్ లేదా ఇంటర్‌లో మ్యాథ్స్‌తో ఏదైనా పీజీ చదివినవారు అర్హులు. కోల్‌కతా క్యాంపస్‌లో కోర్సు అందిస్తున్నారు. ఐఎస్ఐ పరీక్షతో 20, గేట్ స్కోర్‌తో 5 మందిని చేర్చుకుంటారు.

క్వాలిటీ, రిలయబిలిటీ అండ్ ఆపరేషన్ రిసెర్చ్ (క్యూఆర్ఓఆర్): స్టాటిస్టిక్స్‌లో మాస్టర్ డిగ్రీ ఉండాలి. దీంతోపాటు ఇంటర్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ చదివుండాలి. లేదా మ్యాథ్స్‌లో మాస్టర్ డిగ్రీతో పాటు డిగ్రీలో స్టాటిస్టిక్స్ ఇంటర్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ చదివుండాలి. లేదా బీఈ/బీటెక్ ఉండాలి. కోల్‌కతా క్యాంపస్‌లో కోర్సు అందుబాటులో ఉంది. 32 సీట్లు ఉన్నాయి.

పీజీ డిప్లొమా

ఈ కోర్సుల వ్యవధి ఏడాది.

స్టాటిస్టికల్ మెథడ్స్ అండ్ అనలిటిక్స్: మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ లేదా బీఈ/ బీటెక్ చదివినవాళ్లు దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సు వ్యవధి ఏడాది. చెన్నై, తేజ్‌పూర్ క్యాంపస్‌ల్లో అందిస్తున్నారు. చెన్నైలో 25, తేజ్‌పూర్‌లో 18 సీట్లు ఉన్నాయి.

పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ మేనేజ్‌మెంట్ విత్ స్టాటిస్టికల్ మెథడ్స్ అండ్ అనలిటిక్స్ (పీజీడీఏఆర్ఎస్ఎంఏ): ఈ కోర్సును గిరిడీ (జార్ఖండ్) క్యాంపస్‌లో అందిస్తున్నారు. ఇందులో 18 సీట్లు ఉన్నాయి. డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. ఇంటర్‌లో మ్యాథ్స్ లేదా స్టాటిస్టిక్స్ చదివుండాలి. ఈ కోర్సుకు స్టైపెండ్ లేదు.

అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో పీజీ డిప్లొమా: ఈ కోర్సును గత రెండేళ్ల నుంచి ఆన్‌లైన్‌లో కోర్స్ఎరాతో కలిసి అందిస్తోంది. ఇంటర్‌లో మ్యాథ్స్ చదివి, ఏదైనా డిగ్రీ పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్షతో ఎంపికలు ఉంటాయి. 30 సీట్లు ఉన్నాయి.

జేఆర్ఎఫ్

స్టాటిస్టిక్స్ 9, **మ్యాథ్స్** 10, **క్వాంటిటేటివ్ ఎకనామిక్స్** 8, **కంప్యూటర్ సైన్స్** 20, **క్వాలిటీ రిలయబిలిటీ అండ్ ఆపరేషన్స్ రిసెర్చ్** 4, **ఫిజిక్స్ అండ్ అప్లయిడ్ మ్యాథ్స్** 6, **జియాలజీ** 3, **బయలాజికల్ సైన్స్** 4, **లింగ్విస్టిక్స్** 1 చొప్పున జేఆర్ఎఫ్ అవకాశం లభిస్తుంది. కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, చెన్నై, గిరిడీ క్యాంపస్‌ల్లో ఈ కోర్సులు ఉన్నాయి. దీన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్నవారికి ఎస్ఆర్ఎఫ్‌లోకి తీసుకుంటారు. సంబంధిత విభాగాల్లో పీజీ పూర్తి చేసుకున్నవారు జేఆర్ఎఫ్‌కు అర్హులు. ఎన్‌బీహెఎం/సీఎస్ఐఆర్/ యూజీసీ నెట్ స్కోరుతో అవకాశం కల్పిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 2.
దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ.1500, జనరల్ మహిళలకు రూ.1000. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు రూ.750
పరీక్ష: మే 12న.
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం.
వెబ్‌సైట్: https://www.isical.ac.in/

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 143 ఆఫీసర్‌లు

బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా ఉన్న తమ శాఖల్లో రెగ్యులర్ ప్రాతిపదికన 143 ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- క్రెడిట్ ఆఫీసర్: 25
- చీఫ్ మేనేజర్: 09
- లా ఆఫీసర్: 56
- డేటా సైంటిస్ట్: 02
- ఎంఎల్ ఓపీఎస్ ఫుల్‌స్టాక్ డెవలపర్: 02
- డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్: 02
- డేటా క్వాలిటీ డెవలపర్: 02
- డేటా గవర్నెన్స్ ఎక్స్‌పర్ట్: 02
- ప్లాట్‌ఫాం ఇంజినీరింగ్ ఎక్స్‌పర్ట్: 02
- లైనక్స్ అడ్మినిస్ట్రేటర్: 02
- ఒరాకిల్ ఎక్సాడేటా అడ్మినిస్ట్రేటర్: 02
- సీనియర్ మేనేజర్: 35
- ఎకనమిస్ట్: 01
- టెక్నికల్ అనలిస్ట్: 01

అర్హత: సంబంధిత విభాగంలో సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ సీఎస్, డిగ్రీ, పీజీ, పీజీడీఎంతోపాటు పని అనుభవం.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా.
దరఖాస్తు రుసుము: రూ.850 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.175).
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10.04.2024.
వెబ్‌సైట్: https://bankofindia.co.in/

ఐఐటీ మద్రాసులో నాన్ టీచింగ్ పోస్టులు

ఐఐటీ మద్రాస్.. 20 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

▼ టెక్నికల్ ఆఫీసర్(కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఈసీఈ/ ఈఈ/ మెకానికల్): 08
▼ జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ (బయాలజీ/ లైఫ్ సైన్స్/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఈసీఈ/ ఈఅండ్ఐ/ ఈఈ/ మెకానికల్): 12

అర్హతలు: సంబంధిత బ్రాంచీలో బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, ఎమ్మెస్సీ, ఎంసీఏతోపాటు పని అనుభవం.
ఎంపిక: రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్/ ట్రేడ్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.500. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ మహిళలకు దరఖాస్తు రుసుము లేదు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 24.04.2024.
వెబ్‌సైట్: https://recruit.iitm.ac.in/

వాక్-ఇన్స్

పాలాస, అగ్రికల్చరల్ కాలేజీలో...

జగిత్యాల జిల్లా, పాలాసలోని అగ్రికల్చరల్ కాలేజ్- 9 పోస్టుల భర్తీకి (పార్ట్‌టైం, ఫుల్ టైం) దరఖాస్తులు కోరుతోంది.
టీచింగ్ అసోసియేట్: 09
విభాగాలు: అగ్రికల్చరల్ ఎకనామిక్స్, అగ్రికల్చరల్ ఇంజినీరింగ్, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్, పాథాలజీ, యానిమల్ ప్రొడక్షన్, స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్, హార్టికల్చర్, అగ్రోనమీ, బయోకెమిస్ట్రీ.
అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఎమ్మెస్సీ, ఎంటెక్, ఎంవీఎస్సీ లేదా పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.
వేతనం: నెలకు ఫుల్ టైం అభ్యర్థులకు ఎమ్మెస్సీ చేసివుంటే రూ.40,000, పీహెచ్‌డీ చేసివుంటే రూ.45,000.
పార్ట్ టైం అభ్యర్థులకు నెలకు రూ.35,000
ఇంటర్వ్యూ తేదీలు: ఏప్రిల్ 3, 4
ప్రదేశం: అసోసియేట్ డీన్ కార్యాలయం, అగ్రికల్చరల్ కాలేజ్, పాలాస, జగిత్యాల జిల్లా -505 529.
వెబ్‌సైట్: https://www.pjtsau.edu.in/

అగ్రికల్చరల్ కాలేజీలో పార్ట్‌టైం టీచర్లు

సిరిసిల్ల జిల్లా తోరణాలలోని అగ్రికల్చరల్ కాలేజీ... తాత్కాలిక ప్రాతిపదికన 5 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పార్ట్ టైం టీచర్లు: 05
అర్హత: సంబంధిత విభాగంలో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ, ఎంవీఎస్సీ, ఎంటెక్.
వేతనం: నెలకు రూ.35,000
ఇంటర్వ్యూ తేదీ: 02-04-2024
ప్రదేశం: అసోసియేట్ డీన్ కార్యాలయం, బీజేఆర్ అగ్రికల్చరల్ కాలేజీ, జిల్లేల, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల- 505405
వెబ్‌సైట్: https://www.pjtsau.edu.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఆర్కిటెక్చర్ అండ్ ఇంటీరియర్ డిజైన్

సంస్థ: నిడారియా ప్లానర్ ఆర్కిటెక్ట్స్
నైపుణ్యాలు: 3డీస్ మ్యాక్స్, అడోబ్ ఫొటోషాప్, ఆటోక్యాడ్, ఎంఎస్-ఆఫీస్
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
internshala.com/i/bc30bd

లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్

సంస్థ: అవేసా
నైపుణ్యాలు: ఇంగ్లిష్ రాయడం, గూగుల్ సూట్, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: నెలకు రూ.4,000-8,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
internshala.com/i/958e8d

మ్యూజిక్ డెవలప్‌మెంట్

సంస్థ: బాలీగ్రాడ్ స్టూడియోజ్
నైపుణ్యాలు: ఏబుల్‌టన్ లివ్, అడోబ్ ఆడిషన్, అడాసిటీ, ఆడియో ఎడిటింగ్, ఆడియో మేకింగ్, ఎఫ్ఎల్ స్టూడియో (గతంలో ఫ్రూటీలూప్స్), మ్యూజిక్, వీడియో ఎడిటింగ్
స్టైపెండ్: నెలకు రూ.15,000-17,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 5
internshala.com/i/f01ebd

ఎడ్యుకేషన్ కౌన్సెలర్/ టెలికాలర్

సంస్థ: మైఆన్‌లైన్‌ప్రెప్
నైపుణ్యాలు: ఇంగ్లిష్, హిందీ, కన్నడ, మరాఠీ, తమిళ్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
internshala.com/i/ea2a25

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: అలెన్స్ ఐవేర్
నైపుణ్యాలు: కంటెంట్ రైటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సోషల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
internshala.com/i/4ba74f

వర్డ్‌ప్రెస్ డెవలప్‌మెంట్

సంస్థ: బృహత్ ఇన్ఫోటెక్
నైపుణ్యాలు: పీహెచ్‌పీ, వర్డ్‌ప్రెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
internshala.com/i/d281fd

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

సంస్థ: కోడ్‌జీరో2పై సొల్యూషన్ (ఓపీసీ)
నైపుణ్యాలు: డేటా సైన్స్, టేటా స్ట్రక్చర్స్, డీప్ మెషిన్ లెర్నింగ్, నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, న్యూరల్ నెట్‌వర్క్స్, పైతాన్
స్టైపెండ్: నెలకు రూ.7,000-15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
internshala.com/i/7b041e

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: లీడ్ మైన్స్ మీడియా
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కోరల్‌డ్రా
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
internshala.com/i/51c919

వీడియో ఎడిటింగ్/ మేకింగ్

సంస్థ: బాలీ గ్రాడ్ స్టూడియోజ్
నైపుణ్యాలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింట్, వీడియో మేకింగ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
internshala.com/i/cdce29

సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ (ఆర్గానిక్ కెమిస్ట్రీ)

సంస్థ: కుందుజ్ టెక్నాలజీస్
నైపుణ్యాలు: కెమిస్ట్రీ, ఆన్‌లైన్ టీచింగ్, టీచింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000-6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
internshala.com/i/b08560

వీడియో ఎడిటింగ్

సంస్థ: ఇండికా ఏఐ
నైపుణ్యాలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ప్రీమియర్ ప్రో, వీడియో ఎడిటింగ్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
internshala.com/i/4ba6d9

ఏ కోర్సులు చేయాలి?

ఇంటర్ పరీక్షలు రాశాను. స్పెషల్ ఎడ్యుకేషన్ అండ్ జనరల్ ఎడ్యుకేషన్‌లో బోధనకు ఏ కోర్సులు చేయాలి?
- గణేష్ సాయికుమార్

■ ఇంటర్మీడియట్ తరువాత బోధన రంగానికి సంబంధించిన శిక్షణ పొందాలంటే మీకు రెండు మార్గాలున్నాయి. మొదటిది రెండేళ్ల వ్యవధి ఉన్న డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్. రెండోది- రెండేళ్ల వ్యవధి ఉన్న డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంకు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ గుర్తింపు తప్పనిసరి. ఈ ప్రోగ్రాంలో ప్రవేశానికి డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో మెరుగైన ర్యాంకు పొంది, ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశం పొందవచ్చు. డిప్లొమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంకు నేషనల్ రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు అవసరం. ఈ ప్రోగ్రాంలో ప్రవేశం కోసం ఆలిండియా ఆన్‌లైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ర్యాంకు పొంది జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో ఉన్న వివిధ ఉపాధ్యాయ శిక్షణ సంస్థల్లో దరఖాస్తు చేయాలి. స్పెషల్ ఎడ్యుకేషన్‌లో ఇంటలెక్చువల్ అండ్ డెవలప్‌మెంటల్ డిసెబిలిటీస్, విజువల్ - హియరింగ్ ఇంపెయిర్‌మెంట్.. విభాగాలుంటాయి. వీటిలో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఈసీఐఎల్‌లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీలు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) దేశవ్యాప్తంగా ఉన్న జోనల్ ఆఫీస్‌లు, ప్రాజెక్టు సైటుల్లో 30 గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఈసీఈ/ ఈఈఈ/ మెకానికల్/ సీఎస్ఈ బ్రాంచీల్లో ఇంజినీరింగ్ డిగ్రీ లేదా పీజీ ఫస్ట్‌క్లాస్‌లో పాసైనవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేయటానికి అర్హులు. ఇంజినీరింగ్ డిగ్రీ చివరి ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ధ్రువపత్రాల పరిశీలన నాటిక